ట్రైనీ ఐపీఎస్‌లకు పీఎస్, కేసులపై అవగాహన


ట్రైనీ ఐపీఎస్‌లకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

చిక్కడపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ట్రైనీ ఐపీఎస్‌లకు పోలీస్‌స్టేషన్, కేసులు తదితర అంశాలపై చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య అవగాహన కలిగించారు. రాజస్థాన్, ఢిల్లీ నుంచి వచ్చిన ఇద్దరు ట్రైనీ ఐపీఎస్‌లకు మంగళవారం చిక్కడపల్లిలోని పీఎస్‌లో కేసులపై ఆయన వివరించారు. ఎఫ్ఐఆర్ నుంచి కేసుల దర్యాప్తు, కేసుల పురోగతిలో ఎవరెవరి సహకారం తీసుకుంటుంది, సీసీ ఫుటేజీలతో కేసుల దర్యాప్తు, కీలక కేసులను ఛేదించిన విధానం తదితర అంశాలపై వివరించారు. పీఎస్‌లో అన్ని విభాగాల వారికి చూపించి బయట స్టేషన్ పరిధిలో పర్యటించి వివరించారు. ట్రైనీ ఐపీఎస్‌లకు పోలీసింగ్‌పై వివరించినట్లు సీతయ్య పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బర్కత్‌పుర, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్ మౌళనా ఆజాద్‌నగర్‌లో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వివిధ శాఖల అధికారులతో కలిసి బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యతోపాటు నాలాల పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వస్తోందని తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీ కొత్త పైప్‌లైన్, దోమలను నివారించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, సీనియర్ నాయకుడు డాక్టర్ బద్దుల ఓంప్రకాష్ యాదవ్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కార్పొరేషన్ పదవులివ్వాలి


సునీతారావుకు బయోడేటా అందజేస్తున్న జ్ఞానేశ్వరి

చిక్కడపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మహిళా కాంగ్రెస్ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని టీపీసీసీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గాంధీ భవన్‌లో మంగళవారం జరిగిన మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యుల సమావేశానికి హాజరైన గాంధీనగర్‌కు చెందిన జ్ఞానేశ్వరి మాట్లాడుతూ... పార్టీ అధికారంలోకి రావడానికి మహిళా నేతలు ఎంతో కృషి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమకు అవకాశం కల్పించాలని పలువురు మహిళా నేతలు కోరారని ఆమె వివరించారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుకు తన బయోడేటా అందజేసినట్లు ఆమె తెలిపారు.

జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

- తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు శ్రీనివాస్

బర్కత్‌పుర, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన ఎంపీ సీట్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మున్నూరు కాపులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కువ సీట్లు కేటాయించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అయోధ్య కరసేవలో పాల్గొన్న మున్నూరుకాపు ప్రతినిధులను సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్రావ్, యువక మండలి అధ్యక్షుడు ఏనుగుల హరీష్, మహిళా అధ్యక్షురాలు చామకూర సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టీడీపీ నగర కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శులునల్లెల కిషోర్, పి.బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు జి.యాదగిరిరావు తదితరులుపాల్గొన్నారు.

- రాంనగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి)

బాలుడిని గుర్తిస్తే సమాచారమివ్వండి


బాలుడితో ఇన్‌స్పెక్టర్ సీతయ్య

చిక్కడపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): వివేక్‌నగర్‌లోని శ్రీ అంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం రాత్రి తప్పిపోయిన 11 సంవత్సరాల బాలుడిని పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గమనించి స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరాలు అడగగా తన పేరు వేముల శివరాజ్, తండ్రి పేరు సాయిరాజ్ అని, ఊరు సారంగాపూర్‌గా చెప్పాడు. బాలుడిని గుర్తించిన వారు 8712660160, 8712661246 నెంబర్లలో సమాచారమివ్వాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.


బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్కులో సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు వివేక్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామిగౌడ్



చిక్కడపల్లి డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యాలయంలో సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, కేవీపీఎస్ ప్రధానకార్యదర్శి స్కైలాబ్‌బాబు

మహాయోధుడు సుభాష్‌చంద్రబోస్

రాంనగర్ నియోజకవర్గంలో మంగళవారం సుభాష్‌చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, పలు సంఘాల నేతలు సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్యాన్ని తారస్థాయికి చేర్చిన మహాయోధుడు సుభాష్ చంద్రబోస్ అని పలువురు పేర్కొన్నారు.

- రాంనగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి)


కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్నూరుకాపు మహాసభ నేతలు మణికొండ వెంకటేశ్వరరావు, సుభాష్ తదితరులు


సికింద్రాబాద్‌లో సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సాయిబాబా, ప్రధాన కార్యదర్శులు కిషోర్, బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న శివకాంత్, పురుషోత్తమ్

బర్కత్‌పుర, జనవరి 23(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అవినీతి నిర్మూలన ధర్మయుద్ధ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీ.శివకాంత్, ఎం.పురుషోత్తమ్ డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జీహెచ్ఎంసీ పరిధిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమ నిర్మాణాలు జరిగాయని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని వారు ఆరోపించారు. గోషామహల్ నియోజకవర్గం అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పదేళ్లలో జరిగిన అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేతలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలవల్ల ట్రాఫిక్, కాలుష్యం సమస్యలు పెరిగిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, డి.శ్రీధర్, రాజేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

విశ్వకర్మ శిల్పులను ప్రోత్సహించాలి


శిల్పులకు అవార్డులు ప్రదానం చేస్తున్న డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్, లాలుకోట వెంకటాచారి

బర్కత్‌పుర, జనవరి 23(ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ శిల్పులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలుగు యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్ విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మ శిల్పుల పేరుతో యేటా అవార్డులు అందజేయాలని ఆయన కోరారు. మంగళవారం నారాయణగూడ బొజ్జ జయ సేన మెమోరియల్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్ అధ్యక్షతన శిల్పి జక్కనచార్య, విశ్వశిల్పి రామప్ప పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విశ్వకర్మ శిల్పులు ఎంతో విశిష్ట స్థానంలో ఉన్నారని అన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ లాలుకోట వెంకటాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో పుట్టి చరిత్రపుటల్లో నిలిచిన ఆచార్య జయశంకర్, రచయిత డాక్టర్ కపిలబాయి లింగమూర్తి, గ్రంథాలయ ఉద్యమ నేత డాక్టర్ విఠలాచార్య, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేయాలని కోరారు. పురస్కారాలను అందుకున్న వారిలో రాయబండి బాలాచారి, ఎం.శ్రీహరి, రామలింగాచార్యులు, పుల్లయ్యచార్యులు, ఎర్రోజు అశోక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటరమణ, సంఘం ప్రధాన కార్యదర్శి చోల్లేటి కృష్ణమాచారి, కోశాధికారి రాగిపణి రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్‌కు మీడియా ప్రతిభా పురస్కారం


షేక్ అన్సారీకి పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ శేషశయనారెడ్డి

చిక్కడపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ న్యూస్‌చానల్ 'ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి' వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్ షేక్ అన్సారీకి మీడియా ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేశారు. జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి త్యాగరాయగానసభలో సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి అన్సారీకి పురస్కారం ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీడియాలో నాణ్యమైన ప్రసారాలకు తెరవెనుక పనిచేసే వారి సమష్టి కృషి కారణమన్నారు. కళాపోషకుడు రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించిన సభలో బి.నరసింహారావు, కే.విజయలక్ష్మి, రవికుమార్, కుసుమభోగరాజు పాల్గొనగా, సంస్థ చైర్మన్ గుదిబండ వెంకటరెడ్డి స్వాగతం పలికారు.

'కలుషిత నీటి సమస్య పరిష్కరించండి'

ముషీరాబాద్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలి కాలనీలో కలుషిత నీటి సమస్య పరిష్కారంలో జలమండలి అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పద్మశాలి కాలనీ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఆంజనేయులు ఆరోపించారు. మంగళవారం పద్మశాలికాలనీలోని 1-4-27/72/107 ప్రాంతంలో కలుషిత నీటి నివారణకు 10 రోజుల క్రితం రోడ్డును తవ్వి జలమండలి అధికారులు అలాగే వదిలేశారని ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ గుంతలో మురుగునీరు నిలిచి తీవ్ర దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

'రోడ్డు పనులు పూర్తి చేయాలి'

రాంనగర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హరినగర్‌లో చేపట్టిన రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ కె.రవిచారి అధికారులకు సూచించారు. ఎన్నికల ముందు ఈ రోడ్డు నిర్మాణానికి రూ. 20లక్షలతో శంకుస్థాపన చేశామని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనుల్లో జాప్యం జరిగిందని, త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ మురళి, నాయకులు జనార్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పనుల్లో నాణ్యత పాటించాలి'

ముషీరాబాద్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌస్ ఉద్దీన్ తాహా అన్నారు. మంగళవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని గుల్షన్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు షరీఫ్, నూర్ ఉద్దీన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

27న 'ఫణిభార్గవ్‌యాదిలో' కార్యక్రమం

చిక్కడపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): యువ విద్యార్థి నాయకుడు, తెలంగాణ అభిమాని ఫణి భార్గవ్ యాదిలో... పేరిట నివాళి కార్యక్రమాన్ని ఈనెల 27న సాయంత్రం త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నట్లు కళానిలయం సంస్థ కార్యదర్శి సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కె.రామచంద్రమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. సీనియర్ జర్నలిస్టులు పగిడిపాల ఆంజనేయులు, ఎం.రాఘవేందర్‌రెడ్డి, 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' సీనియర్ కరస్పాండెంట్ కుమారి ఎస్.హేమలతకు నగదు పురస్కారం బహూకరణ ఉంటుందని ఇంటర్ విద్యార్థి సడియా బేగంకు ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు.

28న ప్రతిభా పురస్కారాల ప్రదానం

బర్కత్‌పుర, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 28న మున్నూరుకాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్రావ్ తెలిపారు. ఆదివారం కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో ఈ ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో 90శాతం మార్కులకు సాధించిన విద్యార్థులకు, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

అర్హులైన వారికి 'ఆయుష్మాన్ భారత్'


అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమాదేవి

బర్కత్‌పుర, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్‌లో అర్హులైన వారికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేస్తున్నట్లు కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో ఆయుష్మాన్ భారత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ద్వారా నిరుపేదలు అన్నిఆస్పత్రుల్లో రూ. 5లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మనోజ్‌రెడ్డి, పద్మజ, ఇంద్రజ, సబిత, అనురాధ, లావణ్య పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ విజయభాస్కర్ వివరించారు. నారాయణగూడ 11కేవీ పరిధిలోని బాగ్‌లింగంపల్లి, ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్, సూర్యనగర్, దత్తానగర్, దీపక్ థియేటర్, అరోరా డిగ్రీ కాలేజ్ ప్రాంతాల్లో ఉదయం 9.30నుంచి 11.30 గంటల వరకు, చిక్కడపల్లి పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయం లేన్, ఉమాగార్డెన్ ప్రాంతాల్లో ఉదయం 11.30నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు, గాంధీకుటీర్ పరిధిలోని విఠల్‌వాడి శివాలయం, నారాయణ కాలేజ్, ఎయిర్‌బస్ అపార్ట్‌మెంట్, హిమాయత్‌నగర్‌ప్రాంతాల్లో 3 నుంచి 5 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

- హైదరాబాద్ సిటీ 1 కవాడిగూడ పరిధిలోని మారియట్‌హోటల్ ఎదురు ప్రాంతం, కవాడిగూడ పెట్రోల్‌బంక్, కొత్తబజార్, హనుమాన్‌టెంపుల్, సంధ్యాబార్, పద్మశాలికాలనీ ప్రాంతాల్లో 10 నుంచి 12 గంటల వరకు, గోశాల పరిధిలోని లోయర్ ట్యాంక్‌బండ్, అంబేద్కర్ భవన్, రజకకాలనీ, సర్దార్‌జీ పంప్‌హౌస్, తారానగర్, సింగాడికుంట, డీబీఆర్‌మిల్ ప్రాంతాల్లో 2 నుంచి 4 గంటల వరకు సరఫరా ఉండదని ఏడీఈ ప్రేమానంద్‌సాయ్ తెలిపారు.

బీసీ ముఖ్యకార్యదర్శిని కలిసిన వడ్డెర సంఘం నేతలు

చిక్కడపల్లి: వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ ప్రతినిధులు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. వడ్డెరుల దైవం వడ్డె ఓబన్న జయంతి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించిన సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ జరిపేటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య, డైరెక్టర్ డా. ఓర్సు కృష్ణయ్య, మక్కల పెంటేష్, శ్రీనివాస్, పల్లపు నారాయణ, ముత్యాలు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

రాంనగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీఆర్‌సీటీఏ) సమావేశం, 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలోని ఆంధ్ర మహిళా సభ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సీ.హెచ్.పిచ్చయ్య, ఏ.పుల్లయ్య, సహాయ కార్యదర్శి కె.ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరాం హాజరవుతారని తెలిపారు. రిటైర్డ్ టీచర్స్ పాల్గొనాలని వారు కోరారు.

సుందరకాండ మహాయజ్ఞ పారాయణం

చిక్కడపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలోని కోనసీమ ద్రావిడ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కర్రా శ్రీనివాస్‌చే వైభవంగా సుందరకాండ మహా యజ్ఞ పారాయణం నిర్వహించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలామణి, ఆదిభట్ల కామేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి బండి శ్రీనివాస్ ద్రావిడ, ముంతా నరసింహ శాస్త్రి, పేరి భీమశంకరం, కందాళరామచంద్ర పాల్గొన్నారు. వివేక్‌నగర్‌లో బీజేపీ సీనియర్ నేత కృష్ణ చతుర్వేదుల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి జై శ్రీరాం నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, రవితేజ్, గిరి, రామకృష్ణ, హరి, రవిశంకర్ పాల్గొన్నారు.

- అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని రాంనగర్ డివిజన్‌లోని హరినగర్ భారత సత్య సం ఘం ఆధ్వర్యంలో 1992లో జరిగిన కరసేవలో పాల్గొన్న కత్తుల కమలాకర్‌రాజును మంగళవా రం సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పిరంగి భాను, కత్తుల కిరణ్, ముదిగొండ మురళి, పి.విజయకృష్ణ, పిరంగి నాగరాజు, రాజేష్, గజ్జెల చంద్రశేఖర్, కొండమడుగు మధు,రాహుల్ తదితరులు పాల్గొన్నారు. **- రాంనగర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి)**



కోటి ప్రత్యంగిర మహాయాగంలో శ్రీరాముడి పట్టాభిషేకం


ఎమ్మెల్సీ వాణీదేవికి జ్ఞాపికను అందజేస్తున్న సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి

కవాడిగూడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం శ్రీరాముడి పట్టాభిషేకం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణ ఉత్సవాల సందర్భంగా కుర్తాళం సిద్ధేశ్వర పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి ప్రత్యంగిర మహాయాగంలో భాగంగా మూడో రోజు శ్రీరాముని పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వాణీదేవి, విద్యాశాఖ కమిషనర్ దేవసేనతో పాటు భక్తులు పాల్గొన్నారు. శ్రీరాముని పట్టాభిషేకం నిర్వహించడం సంతోషంగా ఉందని సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో రమ్యానంద భారతి స్వామి, పీఠం కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

బాలరాముడి ప్రాణప్రతిష్ఠతో జీవితం ధన్యమైంది


మాణికపూర్ సెంట్రల్ జైల్ పత్రాన్ని చూపిస్తున్న మాజీ కార్పొరేటర్ రవీందర్

కవాడిగూడ: అయోధ్యలో రామమందిరం నిర్మించాలని 1990లో జరిగిన కరసేవలో పాల్గొని ఉత్తర్‌ప్రదేశ్‌లేని మాణికపూర్ సెంట్రల్ జైలులో జైలు జీవితం గడిపిన కరసేవకుడు, మాజీ కార్పొరేటర్ టి.రవీందర్ తన జీవితం ధన్యమైందని అన్నారు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ దేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. కరసేవలో జైలు జీవితం అనుభవించిన సమయంలో జైలు అధికారులు ఇచ్చిన పత్రాన్ని దోమలగూడ అడ్వకేట్ కాలనీలో శ్రీబాలదానమ్మ ఆలయం వద్ద ప్రదర్శించారు.

భోలక్‌పూర్‌లో శ్రీరాముడి ఊరేగింపు


భోలక్‌పూర్‌లో శ్రీరాముడిని పల్లకీలో ఊరేగిస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు బిజ్జి కనకేష్ కుమార్ తదితరులు

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ బాకారం నుంచి మంగళవారం శ్రీరాముడిని పల్లకీలో ఊరేగించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజ్జి కనకేష్ కుమార్ ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లోని మహాత్మానగర్, ఇందిరానగర్, ఎస్‌బీఐ కాలనీ, దేవిచౌక్ ప్రాంతాల్లో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో మహాత్మానగర్ నాయకులు బాబు, సాయి, రాములు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో సంబరాలు


సంబరాల్లో బీజేపీ, బీజేవైఎం శ్రేణులు

చిక్కడపల్లి: బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు ఎ. వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ వద్ద సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీ, బీజేవైఎం నాయకులు మదన్‌మోహన్, ఆనంద్, నర్సింహ, యాదగిరి, అభిషేక్, చిన్న, వరుణ్, సాయితేజ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రామనామ గానామృతం


షిరిడీ సాయిబాబా ఆలయంలో కర్నాటక సంగీతకారిణి గాయత్రి శివకుమార్

నల్లకుంట: ప్రముఖ కర్నాటక సంగీత విద్వాంసురాలు కుందేటి గాయత్రి శివకుమార్ తన శిష్యబృందంతో కలిసి పాడిన రామ నామ గానామృతం సంగీతప్రియులను ఆకట్టుకుంది. అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా బాగ్‌అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలోని శ్రీషిరిడీ సాయిబాబా సంస్థాన్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.


చిక్కడపల్లిలో కందూరి కృష్ణ ఫౌండేషన్‌లో జరిగిన దీపాల వెలిగింపు కార్యక్రమంలో చిక్కడపల్లి సీఐ సీతయ్య తదితరులు

- రాంనగర్, (ఆంధ్రజ్యోతి)

- అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్‌లో గోల్నాక వీరశైవ లింగాయత్ సమా జ బంధువుల ఆధ్వర్యంలో 108దీపోత్సవ కార్యక్రమం నిర్వహించా రు. అధ్యక్షుడు సంతోష్ జనవాడే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ బంధువుల రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌ప్రసాద్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మధుసూదన్‌యాదవ్, వీరశైవ లింగాయత్ సమాజ సంఘం నాయకులు పాల్గొన్నారు.